క్లుప్తంగా

అంబేడ్కర్‌కు ఘన నివాళి



నిజామాబాద్‌నాగారం: నగరంలో సోమవారం దమ్మ చక్ర పరివర్తన దిన్ సందర్భంగా పూలాంగ్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి దళితులు, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు పూలమాలలు, వేసి నివాళులు అర్పించారు. నాయకులు రామ్ చందర్ గైక్వాడ్, సుశీల్ కుమార్, నాందేవ్ భీమ్‌రావు, మారుతి, అశోక్, రాజేందర్, శివానంద్, సునీల్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని అంకం ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు సోమవారం సాయంత్రం ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ అంకం జగదీశ్ ప్రారంభించారు. ఆస్పత్రి చైర్మన్, ఆర్థోపెడిక్ వైద్యుడు అంకం గణేష్ మాట్లాడుతూ.. తమ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీతో పాటు ఆయుష్మాన్ భారత్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అంకం ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ పథకాల ద్వారా ఉచిత సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. వైద్యులు అంకం భానుప్రియ, బిజ్జు శబరినాథ్, అంకం రాజు, చైతన్య పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేస్తుంది



ఖలీల్‌వాడి: తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేస్తుందని పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు దేగాం యదాగౌడ్ అన్నారు. నగరంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. సోషల్ మీడియాలో వస్తున్న ఫేక్ న్యూస్‌ను ఎవరు నమ్మవద్దని, టీడీపీ పోటీ చేస్తే తమ ఓటు బ్యాంకు చీలుతుందని భయపడి పలు పార్టీలు ఈ విషయంలో అసత్య ప్రచారం చేస్తున్నాయన్నారు. చంద్రబాబు నాయుడు త్వరలోనే బయటకు వస్తారన్నారు. నాయకులు వినోద్ కుమార్, షేక్ ఫిరోజ్, శంకర్ ముదిరాజ్, నాగేశ్వరరావు, రాజు పాల్గొన్నారు.

అనాథ శవాలకు అంత్యక్రియలు



నిజామాబాద్‌నాగారం: నగరంలో కొన్ని రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు ఇద్దరు అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో అనాథ శవాలకు మంగళవారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, పోలీసుల అనుమతితో దుబ్బ రోడ్డులోని స్మశానవాటికలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, గౌరవ అధ్యక్షుడు మద్ది గంగాధర్, కాసుల సాయితేజ, మయూర్, జయదేవ్, కృష్ణ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

అమ్మవారి లడ్డు వేలం



పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద మంగళవారం నిర్వాహకులు లడ్డు వేలం నిర్వహించారు. వేలంలో గ్రామానికి చెందిన కింగ్స్ యూత్ క్లబ్ సభ్యులు రూ.45వేలకు లడ్డును దక్కించుకున్నారు. యూత్ సభ్యులు సాజీద్, పర్వేజ్, రజినీకాంత్, రితీష్, శ్రీకాంత్, బాలకృష్ణ, దుర్గాప్రసాద్, విజయ్, సాయి, రాజు, అనిరుద్, శరత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

నవీపేట: దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని మార్కండేయ మందిరంలో ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంగళవారం లక్కీడ్రా నిర్వహించారు. ఈ డ్రాలో మొదటి విజేతగా నిలిచిన మర్రిపెద్ద ప్రసాద్‌కు 2 గ్రాముల బంగారం, రెండో విజేత భీమర్తి స్వాతికి వెండి దేవిప్రతిమను అందజేశారు. నిర్వాహకులు మ్యాక లక్ష్మన్, లోకం నర్సయ్య, ఆడెపు గంగాధర్, గుర్రం రవి పాల్గొన్నారు.

వైభవంగా దసరా వేడుకలు



ధర్మారం గ్రామంలో..



పాంగ్రా బ్యాంక్‌కాలనీలో..



నర్సింగ్‌పల్లి ఇందూరు తిరుమల ఆలయంలో..



గాయత్రినగర్‌లో రావణ దహనం



జక్రాన్‌పల్లిలో..



పడగల్‌లో..



నగరంలో పూజలు నిర్వహిస్తున్న గణేశ్‌గుప్తా



తాళ్లరామడుగులో జమ్మి చెట్టుకు పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు



పాత కలెక్టరేట్ వద్ద పూజలు చేస్తున్న టీఎన్జీవోఎస్ ప్రతినిధులు



జమ్మి చెట్టుకు హారతి ఇస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు, తదితరులు



డిచ్‌పల్లిలోని ఏడో బెటాలియన్‌లో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న బెటాలియన్ అధికారులు



డిచ్‌పల్లి మండల కేంద్రంలో..



చంద్రాయన్‌పల్లి గ్రామంలో..

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో సోమవారం దసరా(విజయదశమి) వేడుకలు వైభవంగా జరిగాయి. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో ప్రజలు నూతన వస్త్రాలు ధరించి, జంబి(జమ్మి)చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవార్ల ఆలయాలు, మండపాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలందరూ బంగారం(జమ్మి ఆకులను) ఇచ్చిపుచ్చుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పలు పట్టణాలు, గ్రామాల్లో దసరా సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, రావణాసురుడి దహనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. డిచ్‌పల్లిలోని టీఎస్ఎస్‌పీ ఏడో బెటాలియన్‌లో కమాండెంట్ రాంప్రకాష్ ఆధ్వర్యంలో దసరా సందర్భంగా ఆయుధపూజ నిర్వహించారు. అలాగే జమ్మి చెట్టుకు బెటాలియన్ అధికారులు, సిబ్బంది, ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కొన్ని ప్రాంతాలలో దసరా పండుగను ప్రజలు సోమవారం జరుపుకోగా, మంగళవారం సుభాష్‌నగర్, కంఠేశ్వర్ ప్రాంతాలలో మంగళవారం జరుపుకున్నారు. గాయత్రీనగర్‌లో రావణ దహనం కార్యక్రమం నిర్వహించగా బీజేపీ నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా రావణసురుడి బొమ్మను దహనం చేశారు.







నగరంలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ధన్‌పాల్ సూర్యనారాయణ.. రావణదహనం నిర్వహిస్తున్న దృశ్యం.. గౌతమ్‌నగర్‌లో..



నగరంలో గురుద్వారా కమిటీ ఆధ్వర్యంలో..

నిమజ్జనం.. శోభాయమానం..





నారాయణపల్లెలో శోభాయాత్రలో కోలాటం ఆడుతున్న యువతులు.. మనోహరాబాద్‌లో..



నల్లవెల్లిలో ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సాక్షి నెట్‌వర్క్: దేవి శరన్నవరాత్రుల్లో పూజలందుకున్న దుర్గామాత ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. అమ్మవార్ల విగ్రహాల నిమజ్జనం సందర్భంగా నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో నిర్వహించిన శోభాయాత్ర కనులపండువగా కొనసాగింది. మహిళలు మంగళహారతులతో అమ్మవారి శోభాయాత్రకు స్వాగతం పలికారు. యువతీయువకులు, చిన్నారులు కోలాటాలు, దాండియ ఆడుతూ, నృత్యాలు చేస్తూ అలరించారు. అనంతరం విగ్రహాలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేయగా, పలు గ్రామాల్లోని విగ్రహాలను బాసర వద్ద గల గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.









బర్ధిపూర్‌లో దుర్గామాత.. పడగల్‌లో.. డిచ్‌పల్లిలో అమ్మవారి ఉత్సవ విగ్రహం.. శోభాయాత్రలో మంగళహారతులతో మహిళలు

రూరల్ ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న జక్రాన్‌పల్లి మండల నాయకులు



ఎమ్మెల్యేతో మైలారం ఎంపీటీసీ సతీశ్, గ్రామస్తులు



ధర్పల్లి మండల నాయకులు

సిరికొండ/ధర్పల్లి/జక్రాన్‌పల్లి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మంగళవారం రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిశారు. జిల్లాకేంద్రంలోని తన నివాసంలో ఎమ్మెల్యే బాజిరెడ్డిని కలిసి వారు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మైలారం ఎంపీటీసీ సతీష్, సర్పంచ్‌లు రాజారెడ్డి, రమేష్, గంగదాసు, నాయకులు సంతోష్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, మల్లేష్, తిరుపతి, శ్రీనివాస్, రాజు, శేఖర్, రాజు పాల్‌రెడ్డి, భాస్కర్, కిషోర్ తదితరులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,900	వెండి (కిలో)	77,500
22 క్యారెట్స్	57,812	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	25	50	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	25	50	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	17	30
బీర్నిసుకాయ	60	80	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	60	గోబిపువ్వు	35	50
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	70	90	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా షిషియన్)

స్క్రీన్-1	భగవంత్ కేసరి(తెలుగు)-10.25,1.20, 4.15,7.20,10.30
స్క్రీన్-2	లియో(తెలుగు)-10.05,4.25, 10.40 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)- 1.05, 7.30
స్క్రీన్-3	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)- 9.55, 4.20,10.45 లియో(తెలుగు)-1.15,7.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	లియో(తెలుగు)-11.55,3.20, 6.45, 10.10
స్క్రీన్-2	భగవంత్ కేసరి(తెలుగు) - 12.25,3.35,7.00,10.25
స్క్రీన్-3	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-11.10,6.10 భగవంత్ కేసరి(తెలుగు)-2.45 యారియన్-2(హిందీ)-9.45
స్క్రీన్-4	యారియన్-2(హిందీ)-3.25 గణపతి(హిందీ)-6.35 లియో(తెలుగు)-9.30
దేవి	టైగర్ నాగేశ్వర్‌రావు(తెలుగు)
నటరాజ్	గణపతి(హిందీ)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	లియో(తెలుగు)

మైనారిటీల సంక్షేమానికి కేసీఆర్ కృషి



మైనారిటీ యువకులకు బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని ఆటోనగర్‌లో మంగళవారం రాత్రి మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. నగరంలో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. న్యాక్ ద్వారా యువతీయువకులకు వివిధ కోర్సులలో శిక్షణ అందించి ఉపాధిని కల్పించామన్నారు. నగరంలో ప్రతి డివిజన్‌కు సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. నగరంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ప్రజలు మరోకసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించి, అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. అనంతరం పలువురు మైనారిటీ యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. రెడ్‌కో చైర్మన్ అలీం, మీర్ మజాద్ అలీ, నవీద్ అక్బర్, ఫయాజ్, అక్బర్‌హుస్సేన్, అక్బర్‌ఖాన్, ఫహీం ఖురేషి, అక్తర్‌ఖాన్, అవేస్ తదితరులున్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం



నవీపేట: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులతో చాయ్ పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీకి ఓటేయాలని ఆయన ప్రజలను కోరారు. నాయకులు ద్యాగ సరిన్, ఆనంద్, వంశీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీలో పలువురి చేరిక





నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాకేశ్‌రెడ్డి.. మాక్లూర్ మండలంలో..

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని తొండాకూర్, శాపూర్, కోమట్‌పల్లి ఎంపీటీసీ రాణిమురళి, డొంకేశ్వర్ ఉప సర్పంచ్ నాగిరెడ్డి మంగళవారం బీజేపీలో చేరారు. వారికి ఆర్మూర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి పైడి రాకేశ్‌రెడ్డి బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు పోతుగంటి సురేందర్, అన్నారం ఎంపీటీసీ సంజీవ్ ఉన్నారు.

మాక్లూర్: మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు మంగళవారం బీజేపీలో చేరారు. వారికి ఆర్మూర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి పైడి రాకేష్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి బీజేపీలోకి ఆహ్వానించారు. నాయకులు సురేష్‌నాయక్, జలంధర్, రాజు, బాబురావు, సుభాష్, గణేష్ తదితరులు ఉన్నారు.

జపాన్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

బోధన్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ సంబురాలు ఎల్లలుదాటింది. జపాన్‌దేశ రాజధాని టోక్యోలో స్థిరపడిన తెలంగాణ ఆడబిడ్డలు బతుకమ్మ సంబరాలను సోమవారం వైభవంగా జరుపుకున్నారు. ఈ విషయాన్ని మంగళవారం నిర్వాహకులు తెలిపారు. బోధన్‌లోని రైతు కుటుంబానికి చెందిన బండారు పోశెట్టి కూతురు బండారు ప్రియాంక, కేశ గణేష్‌ల అధ్వర్యంలో తెలంగాణవాసులు కలిసి సంప్రదాయ వస్త్రాలను ధరించి, వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం బతుకమ్మలను ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసి, నృత్యాలు చేస్తూ బతుకమ్మ ఆడిపాడారు.





జపాన్ రాజధాని టోక్యోలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణవాసులు